# జెఫన్యా 3వ అధ్యాయము

1 ముష్కరమైనదియు భ్రష్టమైనదియు అన్యాయము చేయునదియునగు పట్టణమునకు శ్రమ. 2 అది దేవుని
మాట ఆలకించదు, శిక్షకు లోబడదు, యెహోవాయందు విశ్వాసముంచదు, దాని దేవునియొద్దకు రాదు. 3
దానిమధ్య దాని అధిపతులు గర్జనచేయు సింహములు, దాని న్యాయాధిపతులు రాత్రియందు తిరుగులాడుచు
తెల్లవారువరకు ఎరలో ఏమియు మిగులకుండ భక్షించు తోడేళ్లు. 4 దాని ప్రవక్తలు గప్పాలు కొట్టువారు,
విశ్వాసఘాతుకులు; దాని యాజకులు ధర్మశాస్త్రమును నిరాకరించి ప్రతిష్ఠిత వస్తువులను అపవిత్రపరతురు. 5
అయితే న్యాయము తీర్చు యెహోవా దాని మధ్యనున్నాడు; ఆయన అక్రమము చేయువాడు కాడు, అనుదినము
తప్పకుండ ఆయన న్యాయవిధులను బయలుపరచును, ఆయనకు రహస్యమైనదేదియు 6 లేదు; అయినను నీతిహీనులు
సిగ్గెరుగరు. 6 నేను అన్యజనులను నిర్మూలముగా చేయగా వారి కోటలును పాడగును, ఒకడైన సంచరించకుండ
వారి వీధులను పాడుచేసియున్నాను, జనము లేకుండను వాటియందెవరును కాపుముండకుండను వారి పట్టణములను
లయపరచినవాడను నేనే. 7 దాని విషయమై నా నిర్ణయమంతటి చొప్పున మీ నివాసస్థలము సర్వనాశము
కాకుండునట్లు, నాయందు భయభక్తులు కలిగి శిక్షకు లోబడుదురని నేననుకొంటినిగాని వారు దుష్క్రియలు
చేయుటయందు అత్యాశ గలవారైరి. 8 కాబట్టి యెహోవా సెలవిచ్చు వాక్కు ఏదనగా- నాకొరకు కనిపెట్టుడి,
నేను లేచి యెరవట్టుకొను దినము కొరకు కనిపెట్టి
యుండుడి, నా ఉగ్రతను నా కోపాగ్ని అంతటిని వారిమీద కుమ్మరించుటకై అన్యజనులను పోగుచేయుటకును
గుంపులు గుంపులుగా రాజ్యములను సమకూర్చుటకును నేను నిశ్చయించు కొంటిని; నా రోషాగ్నిచేత
భూమియంతయు కాలిపోవును. 9 అప్పుడు జనులందరు యెహోవా నామమునుబట్టి యేకమనస్కులై ఆయనను
సేవించునట్లు నేను వారికి పవిత్రమైన పెదవుల నిచ్చెదను. 10 చెదరి పోయినవారై నాకు ప్రార్థన చేయు నా
జనులు కూషు దేశపు నదుల అవతలనుండి నాకు నైవేద్యముగా తీసికొని రాబడుదురు. 11 ఆ దినమున నీ
గర్వమునుబట్టి సంతోషించువారిని నీలోనుండి నేను వెళ్లగొట్టుదును గనుక నా పరిశుద్ధమైన కొండయందు నీవిక
గర్వము చూపవు, నామీద తిరుగబడి నీవుచేసిన క్రియలవిషయమై నీకు సిగ్గు కలుగదా? 12 దుః ఖితులగు
దీనులను యెహోవా నామము నాశ్రయించు జనవేషముగా నీమధ్య నుండనిత్తును. 13 ఇశ్రాయేలీ యులలో
మిగిలినవారు పాపము చేయరు, అబద్ధమాడరు, కపటములాడు నాలుక వారి నోటనుండదు; వారు ఎవరి
భయము లేకుండ విశ్రాంతిగలవారై అన్నపానములు పుచ్చుకొందురు; 14 సీయోను నివాసులారా, ఉత్సాహధ్వని
చేయుడి; ఇశ్రాయేలీయులారా, జయధ్వని చేయుడి; యెరూషలేము నివాసులారా, పూర్ణహృదయముతో సంతోషించి
గంతులు వేయుడి. 15 తాను మీకు విధించిన శిక్షను యెహోవా కొట్టివేసియున్నాడు; మీ శత్రువులను ఆయన
వెళ్లగొట్టి యున్నాడు; ఇశ్రాయేలుకు రాజైన యెహోవా మీ మధ్య ఉన్నాడు, ఇక మీదట మీకు అపాయము
సంభవింపదు. 16 ఆ దినమున జనులు మీతో ఇట్లందురు- యెరూష లేమూ, భయపడకుము, సీయోనూ,
ధైర్యము తెచ్చుకొనుము; 17 నీ దేవుడైన యెహోవా నీ మధ్య ఉన్నాడు; ఆయన శక్తిమంతుడు, ఆయన మిమ్మును

రక్షించును, ఆయన బహు ఆనందముతో నీయందు సంతోషించును, నీయందు తనకున్న ప్రేమనుబట్టి శాంతమువహించి నీయందలి సంతోషము చేత ఆయన హర్షించును. 18 నీ నియామకకాలపు పండుగలకు రాలేక చింతపడు నీ సంబంధులను నేను సమకూర్చెదను, వారు గొప్ప అవమానము పొందినవారు. 19 ఆ కాలమున నిన్ను హింసపెట్టువారి నందరిని నేను శిక్షింతును, కుంటుచు నడుచువారిని నేను రక్షింతును, చెదరగొట్టబడినవారిని సమకూర్చుదును, ఏయే దేశములలో వారు అవమానము నొందిరో అక్కడనెల్ల నేను వారికి ఖ్యాతిని మంచిపేరును కలుగజేసెదను. 20 ఆ కాలమున మీరు చూచుచుండగా నేను మిమ్మును సమకూర్చిన తరువాత మిమ్మును నడిపింతును; నిజముగా భూమిమీదనున్న జనులందరి దృష్టికి నేను మీకు ఖ్యాతిని మంచి పేరును తెప్పింతును; ఇదే యెహోవా వాక్కు.

# Zephaniah 3

1 Woe to her that is filthy and polluted, to the oppressing city! 2 She obeyed not the voice; she received not correction; she trusted not in the LORD; she drew not near to her God. 3 Her princes within her are roaring lions; her judges are evening wolves; they gnaw not the bones till the morrow. 4 Her prophets are light and treacherous persons: her priests have polluted the sanctuary, they have done violence to the law. 5 The just LORD is in the midst thereof; he will not do iniquity: every morning doth he bring his judgment to light, he faileth not; but the unjust knoweth no shame. 6 I have cut off the nations: their towers are desolate; I made their streets waste, that none passeth by: their cities are destroyed, so that there is no man, that there is none inhabitant. 7 I said, Surely thou wilt fear me, thou wilt receive instruction; so their dwelling should not be cut off, howsoever I punished them: but they rose early, and corrupted all their doings.

8 Therefore wait ye upon me, saith the LORD, until the day that I rise up to the prey: for my determination is to gather the nations, that I may assemble the kingdoms, to pour upon them mine indignation, even all my fierce anger: for all the earth shall be devoured with the fire of my jealousy. 9 For then will I turn to the people a pure language, that they may all call upon the name of the LORD, to serve him with one consent. 10 From beyond the rivers of Ethiopia my suppliants, even the daughter of my dispersed, shall bring mine offering. 11 In that day shalt thou not be ashamed for all thy doings, wherein thou hast transgressed against me: for then I will take away out of the midst of thee them that rejoice in thy pride, and thou shalt no more be haughty because of my holy mountain. 12 I will also leave in the midst of thee an afflicted and poor people, and they shall trust in the name of the LORD. 13 The remnant of Israel shall not do iniquity, nor speak lies; neither shall a deceitful tongue be found in their mouth: for they shall feed and lie down, and none shall make them afraid.

14 Sing, O daughter of Zion; shout, O Israel; be glad and rejoice with all the heart, O
daughter of Jerusalem. 15 The LORD hath taken away thy judgments, he hath cast out
thine enemy: the king of Israel, even the LORD, is in the midst of thee: thou shalt not see
evil any more. 16 In that day it shall be said to Jerusalem, Fear thou not: and to Zion, Let
not thine hands be slack. 17 The LORD thy God in the midst of thee is mighty; he will
save, he will rejoice over thee with joy; he will rest in his love, he will joy over thee with
singing. 18 I will gather them that are sorrowful for the solemn assembly, who are of thee,
to whom the reproach of it was a burden. 19 Behold, at that time I will undo all that afflict
thee: and I will save her that halteth, and gather her that was driven out; and I will get them
praise and fame in every land where they have been put to shame. 20 At that time will I
bring you again, even in the time that I gather you: for I will make you a name and a praise
among all people of the earth, when I turn back your captivity before your eyes, saith the
LORD.